# 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీ పోతా..

# మీకేంది బాధ



మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 10 నవభూమిప్రతినిధి: అఖిల పక్ష సమావేశానికి పిలిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌లో ఉండి కూడా రాలేదని.. కేసీఆర్ బాధపడుతారని కేంద్రమంత్రి సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. మనోహర్ లాల్ కట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని మోడీ అన్నారని.. అదే ఇవ్వమని అంటున్నామన్నారు. జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోందని.. కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుందని ప్రశ్నించారు. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్ అని ఆరోపించారు. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే అని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతానన్నారు. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 39 సార్లు కాదు 99 సార్లు ఢిల్లీకి వెళ్తానని సీఎం తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావల్సినవి తెచ్చుకుంటానన్నారు .రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చినట్లు తెలిపారు. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయన్నారు. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయామని విమర్శించారు.

**కేసీఆర్‌కు బలుపు...**

'నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని. కేసీఆర్‌ను ఓడించింది నేను. కేసీఆర్‌ను గుండుసున్నా చేసింది నేను. కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేను. అడ్డగోలుగా మాట్లాడడంలో కేసీఆర్‌కు మించినవాళ్ళు ఎవరున్నారు.కేటీఆర్ స్థాయి ఏంటి. కేసీఆర్‌కు బలుపు తప్ప ఏముంది. తండ్రీ కొడుకులకు బలుపు తప్పా ఏముంది.అసెంబ్లీలో అధికారపక్షం కంటే ప్రతిపక్షానికి ఎక్కువ సమయం ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షం లేని రాజకీయాలు చేయాలని తాము అనుకోవడం లేదన్నారు. వాళ్ళు మూసేసిన ధర్నా చౌక్ మేం తెరిచామన్నారు. విమర్శలు చేస్తే పరిశీలించుకుంటామని.. సలహాలు ఇస్తే తప్పకుండా స్వీకరిస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వీలైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. అది తప్ప ఏం చేయలేదు.. జీతభత్యాలు తీసుకొని పని చేయని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. పార్టీ నిర్ణయాలు ప్రెసిడెంట్ తీసుకుంటారని.. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛ పార్టీ అధ్యక్షుడికి ఉంటుందని తెలిపారు. పదేండ్లలో అప్పులు, తప్పులు తప్పా కేసీఆర్ ఏం చేయలేదన్నారు. అప్పుల విషయంలో కేసీఆర్ తప్పుడు లెక్కలు చూపెట్టారని దుయ్యబట్టారు.కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులు కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో బయట పెడుతామన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు దుర్మార్గులని మండిపడ్డారు. తెలంగాణలో శవాలు లేస్తున్నాయని తెలియగానే తీన్మార్ డాన్సులు చేస్తున్నారని.. పంటలు ఎండితే ప్రతిపక్షాలు సంతోషపడుతున్నాయని విమర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడితే బాధపడాలని.. ఇంత దుర్మార్గులు ప్రపంచంలో ఎవరైనా ఉంటారా అని అన్నారు. రోజమ్మ పెట్టిన రొయ్యల పులుసు తిన్నది ఎవరని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఈ తలనొప్పులు ఉండకపోయేదన్నారు. ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు పెట్టింది ఎవరన్నారు. కరువు వస్తే ఇంత పంట పండుతుందా అని అన్నారు

## తెలంగాణలో మారుతున్న రాజకీయం..

# కలిసొచ్చేదెవరికి

హైదరాబాద్, మార్చి 10 నవభూమిప్రతినిధి:ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనంటూ కమలం నేతలు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వంపై తక్కువకాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబో తున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది గెలుపుతో ఉత్సాహం, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ప్లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానంలో బీజేపీ ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన అంజిరెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టింది. గెలుచుకోగలిగింది.




నవభూమి

తెలంగాణ అనుబంధం

11 మార్చి ,2025 మంగళవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


## మేము అప్పుడే ప్రపోస్ చేశాం..

# బీజేపీ అడ్డుకుంది



హైదరాబాద్, మార్చి 10: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్ , హరీష్ రావు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. దాసోజు శ్రవణ్‌ను గతంలోనే టీఆర్ఎస్ ప్రతిపాదించిందని.. 2023లో అప్పుడు బీజేపీ ఆపిందన్నారు. ఆయన గతంలో టీఆర్‌ను వీడకపోతే ఎప్పుడో ఎమ్మెల్సీ అయ్యేవారని అన్నారు. పట్టుబట్టి బీజేపీ ఆపిందని... ఇప్పుడు వారు ఆపినప్పటికీ దాసోజుకు బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందని మాజీ మంత్రి అన్నారు.

రేవంత్ రెడ్డిది ఢిల్లీలో ఏమీ నడుస్తలేదన్నారు. సాక్షాత్తు రాహుల్ గాంధీ గుజరాత్‌లో రేవంత్‌ను ఉద్దేశించి తమ పార్టీలో బీజేపీకి కోవర్టులు ఉన్నారని అన్నారన్నారు. రేవంత్ జుట్టు ఢిల్లీలో ఉందని.. ఆయన స్థానంలో ఎవరు ఉన్నా అదే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్ట్రాంగ్ లీడర్లను బీజేపీ, కాంగ్రెస్ ఎదగనివ్వదని విమర్శించారు. ఇప్పటికీ మంత్రివర్గ విస్తరణ లేదన్నారు. రేవంత్ రెడ్డికి అంత ఉంటే ముందు కేబినెట్ విస్తరణ చేసేవారన్నారు. 39 సార్లు ఢిల్లీకి ఫ్లైట్ ఎక్కడం దిగడం తప్ప చేసింది ఏం లేదని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చుట్టూ నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉన్నారని కామెంట్స్ చేశారు. వారి సహకారంతో డబ్బులు భారీగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. టీడీఆర్ పేరిట రేవంత్ రెడ్డి భారీ కుంభ కోణానికి తెర లేపబోతున్నారని.. వెంటనే దీనిమీద శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1947 నుంచి దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఎం ఇంత స్థాయిలో డబ్బులు సంపాదించడం తెలియదేమో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రైవేట్ వ్యక్తుల దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందన్నారు. ఇండియా టుడే సదస్సులో రేవంత్ రెడ్డి దివాళాకోరుతనం బయట పెట్టుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వస్తారు. ఈ బడ్జెట్ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని అన్నారు. గవర్నర్ అడ్రెస్ కార్యక్రమంలో కూడా అటెండ్ అవుతారని తెలిపారు. రేవంత్ స్థాయికి తాము చాలన్నారు. 'ఒక లీడర్‌గా , మాజీ మంత్రిగా, కేసీఆర్ బిడ్డగా, ఆయన అభిమానిగా.. నా వ్యక్తిగత అభిప్రాయం మేరకు ఈ చిల్లర గాళ్ళ ముందుకు రావాల్సిన అవసరం లేదు. కేసీఆర్ వస్తారా లేదా అన్నది ఆయన వ్యక్తిగతం' అని చెప్పుకొచ్చారు.

# బీహెచ్ఈఎల్‌లో సీఐఎస్ఎఫ్ 'రైజింగ్ డే' వేడుకలు

❑ **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈడీ కెబి రాజా**

శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 10: కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సిఐఎస్ఎఫ్) 56వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు రామచంద్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ (బీహెచ్ఈఎల్)లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ కమాండెంట్ మంజీత్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన రైజింగ్ డే కవాతు అందరినీ ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థకు భద్రతను కల్పించడంలో సిఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని ఈడీ ప్రశంసించారు. ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వరంగ సంస్థలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రతిష్టాత్మకమైన తాజ్ మహల్, ప్రముఖ పరిశ్రమలు, జాతీయ ఖ్యాతి గడించిన ప్రైవేట్ పరిశ్రమలకు భద్రత కల్పించడంలో సిఐఎస్ఎఫ్ అత్యంత కీలకంగా మారిందని కమాండెంట్ మంజీత్ కుమార్ తెలిపారు. భద్రతా దళం సిబ్బంది ఆయుధాలతో తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అంతకు ముందు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారిని ఈడీ, కమాండెంట్ సత్కరించి అభినందించారు.





# మహనీయుల వర్ధంతి జయంతుల నిర్వహణ కాదు వారి ఆశయ సాధనకు కృషి చేయాలి : టిపిటిఎఫ్



**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 10, నవభూమి:** సామూహిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్‌లోని టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే జీవితమంతా అణగారిన వర్గాలకు విద్యనందించడానికే అంకితమైందని, ఆమె అనుసరించిన మార్గం ఉపాధ్యాయులందరికీ ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. వితంతు మహిళల పునర్వివాహాలకు మార్గం చూపించిన ఆమె, తన జీవితాంతం నిస్వార్థంగా సమాజ సేవలో నిమగ్నమై చివరకు ప్లేగు వ్యాధి బారిన పడి మరణించారని గుర్తుచేశారు. మహనీయుల వర్ధంతి, జయంతుల నిర్వహణ మాత్రమే కాకుండా, వారు చూపిన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని" ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ ఉపేందర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనపు విద్యాసాగర్, గంధసిరి మురళి, మోహన్, జిలకర శ్రీనివాస్, సదయ్య పాల్గొన్నారు

# ఉమ్మడి మండలంలో 108 అంబులెన్స్‌ను సేవలను ఉపయోగించుకోండి


## మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్,, అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం

**వీపనగండ్ల మార్చి 11 నవభూమి-** వీపనగండ్ల,చిన్నంబావి మండలాల్లోని ప్రజలు అత్యవసర సమయాలలో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం తెలిపారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్, అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం, మాట్లాడుతూ,, ఉమ్మడి మండలంలో ఆయా గ్రామాల్లో ఎవరైనా ఎటువంటి అత్యవసరపరిస్థితి లోనైనా మహిళలకు పురిటి నొప్పులు ( ప్రెగ్నెన్సీ) వచ్చినప్పుడు, వాహన ప్రమాదాలు(యాక్సిడెంట్) జరిగినప్పుడు, పాయిజన్ (పురుగులమందు త్రాగడం)బ్రీతింగ్ గుండెనొప్పి, కొట్టుకొని గాయపడినప్పుడు వంటి సంఘటనలు, అంతేకాక పాము,తేలు,కుక్క కాటు,వాంతులు, షుగర్, బిపి, ఎక్కువైనా,తక్కువైనా పెద్ద ఆసుపత్రులకు వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవడానికి 108 అంబులెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు కాన్పు కోసం సొంత వాహనంలో కాకుండా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు



# రోడ్డు ప్రమాదంలో మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఆర్థిక సహాయం అందజేత

**చేగుంట మార్చ్ 11 నవభూమి-** విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో కన్ను మూసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు ఇరువురికి 12,00,000/- (పన్నెండు లక్షలు) అర్థిక సహాయంలి సమగ్ర శిక్షా లో విధులు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా చెగుంట మండలం లో %జ్రాం%గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ నాయక్ %ఁ% శ్రీనివాస్ లు కొద్ది రోజుల క్రితం 14-02-2025 న రోడ్డు ప్రమాదం లో కన్ను మూశారు. ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు మరియు వివిధ మండలాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ముందుకు వచ్చి 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు సేకరించారు). ఈ సేకరించిన ఆర్థిక సహాయన్ని రమేష్ %ఁ% శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద సుకన్య సమృద్ధి అకౌంట్ లో, ఫిక్స్ డిపాజిట్ అకౌంట్ లో కొంత నగదు రూపేణా మరియు కిరాణం సరుకులు అందించారు. దానికి సంబంధించిన పత్రాలను ఈ రోజు వారి కుటుంబ సభ్యులకు అందించారు. వాస్తవానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చెయ్యాలి. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం లేనందున ఉద్యోగులే తలా ఇన్ని డబ్బులు జమ చేసి ఆర్థిక సహాయం చేశారు. ఇకమీదట ప్రభుత్వమే ఎక్సగ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, జిల్లా



కోఆర్డినేటర్స్ జ్యోతి %ఁ% సుధర్షణ మూర్తి, చేగుంట %వీజూ% నీరజ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శేషాద్రి, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కోశాధికారి బొజ్జ సంపత్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షలు దత్తు, మెదక్ జిల్లా %జ్రా% అధ్యక్షులు గట్టయ్య, %వీ×ూ% జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా నాయకులు పులి రమేష్, సంతోష్ రెడ్డి, శ0కర్, ప్రతాప్, ప్రవీణ్, బాలగౌడ్, వినోద ల్, మహేష్, నవీన పాల్గొన్నారు.

# భీమారంలో శ్రీ మల్లన్న స్వామి దేవాలయం భూమి పూజ







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 10 (నవభూమి ):** భీమారం గ్రామంలో యాదవ సంఘం నాయకులు కోల కిష్టయ్య యాదవ్, మండల్ యాదవ్ ఆవుల సురేష్ యాదవ్ ధరవేణి తిరుపతి యాదవ్ జంటలు భూమి పూజలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి మాట్లాడుతూ భీమారం గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయం కావడం గ్రామ ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని బీమారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మల్లన్న స్వామి దేవాలయాన్ని నిర్మించడానికి ముందుకొచ్చిన యాదవులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని భూమి పూజను విజయవంతం చేయడం జరిగింది అని మల్లన్న స్వామి గొల్ల కురుమల ఆరాధ్య దైవం మల్లన్న స్వామి దేవాలయానికి దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు హార్థిక సహాయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీమారం గ్రామం యాదవ సంఘం అధ్యక్షులు కోలా కిష్టయ్య ప్రధాన కార్యదర్శి ఉప అధ్యక్షులు కొమ్ము విజయరాజు కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్, సలహా దారి ధరవేణి తిరుపతి యాదవ్, సొసైటీ అధ్యక్షులు ఆవుల సురేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులు తువ్వ తిరుపతి యాదవ్, ఒగ్గు రమేష్ యాదవ్, తువ్వ కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షులు పుట్ట రాజేందర్ యాదవ్, సర్పంచ్ లు గద్దె రామ్ రెడ్డి, దర్శనలా రమేష్, కాంగ్రెస్ నాయకులు పోడేటి రవి, చేకుర్తి సత్యనారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాజకుమార్ నాయక్, రైతు సంఘం అధ్యక్షులు కటుకూరి ప్రకాశ్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు, యాదవ్ కార్యదర్శి కేశవేణి సత్యనారాయణ యాదవ్, కొమ్ము లింగన్న యాదవ్, రాజన్న యాదవ్, మల్లన్న యాదవ్, లస్మయ్య యాదవ్, చెవ్వ శివ యాదవ్, వడ్లకొండ మల్లేష్, కుల సంఘం నాయకులు మహిళలు పల్గోన్నారు

# బిసి ఉద్యమంలో మహిళలు భాగస్వాములు కావాలి

**మంచిర్యాళ-నవభూమిజిల్లా ప్రతినిధి:** బిసి ఉద్యమంలో మహిళలు భాగస్వాములు కావాలి బిసి సమాజ్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలో సోమవారం జిల్లా బిసి సమాజ్ మహిళ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పద్మాదేవి మాట్లాడుతూ క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే మహిళ సాధికారత సాధిద్దామని అన్నారు. సావిత్రిబాయి పూలే స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి కొనియాడారు.అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిసి రాజ్యాధికార సాధన లో మహిళలు ముఖ్య భూమిక పోషించాలని,బీసీ ఉద్యమంలో మహిళ మేధావులు పాల్గొని బీసీ రాజ్యాధికార సాధన లో భాగస్వామ్యులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సీనియర్ నాయకురాలు ఈన వంక నాగలక్ష్మి, బూర్ల జ్యోతి. పొడేటి సంగీత.



శ్రీరామోజు సాంబలక్ష్మి, రాపాక సారిక, కుమ్మరి రజిని, బొంపల్లి సునీత, సముద్రాల కవిత, చొప్పరి కవిత, శ్రీదేవి, రోడ్డ స్వర్ణలత పాల్గొన్నారు

## ఉత్తమ గ్రామ కార్యదర్శికి ఘనంగా సన్మానం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి మార్చి 10 (నవభూమి ):** మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మంచిర్యాల్ కుమార్ దీపక్ చేతుల మీదగా ఉత్తమ గ్రామపంచాయతీ కార్యదర్శిగా అవార్డు వచ్చినందుకు సోమవారం రోజున టేకుమట్ల గ్రామ కార్యదర్శి శ్రావణి కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లు ఉమారాణి, జ్యోతి,అంగన్వాడి ఉపాధ్యాయురాలు వరలక్ష్మి,టేకుమట్ల కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ గోనె నర్సయ్య, ఈగ సురేందర్,బల్ల రమేష్,భాస్కర్ల వినోద్,రఘుపతి,ప్రవీణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన - ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మార్చి 10 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పర్వతగిరి నందు తన స్వగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో రాయపర్తి గ్రామ ఇంచార్జి. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాములు వారిని దర్శించుకున్న ఏలూరి శ్రీనివాసరావు

**భద్రాచలం మార్చి 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ మరియు గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు రామాలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా వారి కార్యవర్గం మరికొంతమంది ఉద్యోగస్తులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగస్తులు అందరూ కూడా ఐక్యమత్యంతో ఉండవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అని తెలుపుతూ, టిఎన్జీవోస్, టీజీవోస్ మరియు ఆలయ ఉద్యోగస్తులకి ధన్యవాదాలు తెలియజేశారు



## బాధిత కుటుంబాలకు బాసటగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### ■ బియ్యం ,నూనెల పంపిణీ

**రాయపర్తి మార్చి 10 (నవభూమి):** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిదేని నారాయణ భార్య దేవకమ్మ గారులి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లిపూస మధు ఎస్ ఆర్ ఆర్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి స్థానిక తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, పార్టీ



ముఖ్య నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కొమ్ము రాజు, ఎల్లస్వామి, కోలా సంపత్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు

**ఏనుకూరు, నవభూమి, మార్చి 10:** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ పిలుపులో భాగంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని చేయాలన్నారు .ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను గుర్తు చేశారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటం సమంజసం కాదన్నారు. మా జాతి ప్రజలు మరోసారి మోసానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో గొడ్ల రామకృష్ణ , మంగళ పూడి రాజ్ కుమార్, పగిడిపల్లి సైదులు, కిన్నెర సురేష్, చిలుకూరి రాజేష్ , ఏర్పుల సురేష్, మారుబత్తుల రాకేష్ , యంగళ ప్రసన్నకుమార్, సురేందర్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు ఏనుకూరు, నవభూమి, మార్చి 10: ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగళ నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ మాదిగ పిలుపులో భాగంగాఎమ్మార్పీఎస్ రాష్ట్ర



కమిటీ ఆదేశానుసారం ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని చేయాలన్నారు .ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను గుర్తు చేశారు. దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటం సమంజసం కాదన్నారు. మా జాతి ప్రజలు మరోసారి మోసానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు .

ఈ కార్యక్రమంలో గొడ్ల రామకృష్ణ , మంగళ పూడి రాజ్ కుమార్, పగిడిపల్లి సైదులు, కిన్నెర సురేష్, చిలుకూరి రాజేష్ , ఏర్పుల సురేష్, మారుబత్తుల రాకేష్ , యంగళ ప్రసన్నకుమార్, సురేందర్ , కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దోమల వాగు చెరువుకి సీతారామ నీరు విడుదల

### ■ ఇబ్బందులను తొలగించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపాడు మార్చి 10 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో సుమారు వెయ్యి ఎకరాలు భూమి సాగులో ఉన్న సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి 75 హెచ్ పి కెపాసిటీ గల మోటర్ తో కాలువ ద్వారా దోమల వాగు చెరువుకు నీటిని తరలింపు చేసే కార్యక్రమం చేపట్టారు. 500 ఎకరాలు సాగు చేసే రైతులకు ఈ సాగు నీటి వల్ల రైతులకు ఇబ్బందులు తొలుగుతున్నాయి. ఈ నీరు తొలత టేకులచెరువు వాగులకు చేరి అనంతరం దోమల వాగు చేరుతుంది. అందువల్ల ఎమ్మెల్యే కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షంవ్యక్తం చేస్తూ ఉన్నారు. దోమల వాగు చెరువులో ఈ నీరు చేరితే రాబోయే కాలంలో గ్రౌండ్లో వాటర్ కూడా పెరిగే అవకాశాలు ఉంటాయని సాగునీరు ఇబ్బందులు రైతులకు తొలుగుతాయని పలువురు భావిస్తున్నారు.



రైతులు పాలిట ఎంతో మక్కువ అభిమానం కలిగినటువంటి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేడు సీతారామ ప్రాజెక్టు నుండి నీటిని దోమల బాబు చెరువుకి విడుదల చేయటం ఎంతో సంతోషిదాయకమైన విషయంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా రైతులు నానా ఇబ్బందులు పడ్డారు సాగునీరు లేక కానీ రైతుల సమస్యలు పట్ల అవగాహన కలిగినటువంటి రైతు పక్షపాతిగా ఉన్నటువంటి ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు తన హయాంలో రైతులకు సాగునీరు అందే విధంగా అధికారులతో మాట్లాడి నేడు ఈ నీటిని విడుదల చేయటం జరిగింది. రైతులకు అది చేసిన ఇది చేశామని మాటలు చెప్పిన నాయకులు చేతలలో చూపించలేదని పాయం వెంకటేశ్వర్లు మాత్రమే రైతులకు వారి ఇబ్బందులను పరిష్కరించే దిశగా నేడు సీతారామ ప్రాజెక్టు నీటిని విడుదల చేయడంతో ఈ ప్రాంత రైతులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు